హైదరాబాద్ వార్త

మంగళవారం 23, జూలై 2013 16 పేజీలు

# బొమ్మలాటపై డాక్యుమెంటరీ

సైఫాబాద్, జూలై 22 ప్రభాతవార్త: దేశంలో అతి ప్రాచీనమైన జానపద కళ బొమ్మలాట (పప్పెట్రీ షో) కనుమరుగవుతున్న నేపథ్యంలో ప్రస్తుత అధునిక సమాజంలో ప్రజలకు చెరువ చేయ్యాలనే ఉద్దేశ్యంతో 'మ్యాజిక్ ఇన్ అవర్ హాండ్స్' పేరిట ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని రూపొందిస్తున్నామని ఇంగ్లాండ్‌కు చెందిన ఫీలం మేకర్ విక్కి హార్ట్ తెలిపారు.

సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 45 నిమిషాల పాటు నిడివితో ఈ ఏడాది చివరికి ఈ డాక్యుమెంటరీని పూర్తి చేయనున్నామని చెప్పారు. ఇప్పటికే తాను మాస్టర్ ఆఫ్ పపెట్స్ పేరుతో సాంప్రదాయబద్ధంగా వస్తున్న మయన్మార్ (బర్మా) బొమ్మలాట డాక్యుమెంటరీగా రూపొందించడం జరిగిందని. దీనికి గత ఏడాది అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ అవార్డును దక్కించుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. మ్యాజిక్ ఇన్ అవర్ హాండ్స్ శీర్షికన బొమ్మలాటను తెరకెక్కిస్తున్న తాను దేశంలో రకరకాల పప్పెట్రీ షోలను కథా వస్తువుగా తీసుకున్నట్లు చెప్పారు.

ఈ డాక్యుమెంటరీ ప్రధానంగా బొమ్మల తయారీలో చూపించడం, కథ చెప్పడం ఇందుకు అనుగుణంగా వినిపించే సంగీతం, డిజైన్ తదితరమైన అంశాలుగా ఉంటాయని, చారిత్రక, సాంస్కృతిక, సృజనాత్మకత, విజ్ఞానం పెంపొందించేలా ఉండే ప్రదర్శనలతో డాక్యుమెంటరీ ఉంటుందన్నారు. బొమ్మలాట ప్రదర్శనకు స్ఫూర్తి థియేటర్ ఫర్ ఎడ్యుకేషనల్ పప్పెట్రీ ప్రతినిధి పద్మిని రంగరాజన్ ఎంతగానో సహకరిస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో పద్మిని రంగరాజన్ కూడా పాల్గొన్నారు.

**Vartha-Hyderabad- 23-7-2013 Page 16**
**Bommalatta Pai Doumentary-Documentary on Puppetry**
**Saifabad July22 Prabhata Vaartha**

Disappearance of Bommalatta (Puppet Show) from the state from the main stream and also as a process of revival 'Magic in our hands' documentary film on puppetry by London based Vicky Hart said. On Monday during her meet with press at NSS, Hyderabad, she said her present film is going to be of 45 minutes duration and going to be completed by end of this year. By now she has already made a documentary film called 'Master of puppets' that talks about traditional Puppet art of Myanmar (Burma). Her film received International Award in 2012. 'Magic in our Hands' film shortly to be premiered incorporates various issues and inspiring stories related to puppetry.

This documentary covers making of puppets, story line, traditional aspects, historical references, Cultural, scientific aspects songs and relevance to the present days. She also said that Sphoorthi Theatre for Educational Puppetry, Art and Craft-Director Padmini Rangarajan and her theatre is working towards the revival of Puppet art and also extending aid in making of the documentary film. Padmini Rangarajan also participated.